ప్రజాభూమి
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

లగచర్ల రైతులను విచారించిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ


02

తెలంగాణ ఎడిటర్ : విప్పల చంద్రశేఖర్ | సోమవారం | 25.11.2024 | పేజీలు: 08 | నమూనా సంచిక | వెల : అమూల్యం

# ఐపీఎల్ వేలంలో రిషబ్ పంత్ రికార్డు..

ఐపీఎల్ 2025 మెగా వేలంలో రిషబ్ పంత్ రికార్డు ధర రూ.27 కోట్లకు కొనుగోలు చేసిన లక్నో టీమ్


రిషబ్ పంత్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**
ఐపీఎల్ 2025 మెగా వేలంలో భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్ రికార్డు ధర పలికాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు పంత్ అమ్ముడుపోయాడు. లక్నో టీమ్ పంత్‌ను రూ.27 కోట్లకు కొనుగోలు చేసింది. దాంతో ఐపీఎల్ 2024 టైటిల్ విన్నింగ్ టీమ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ రికార్డు బద్ధలైంది. పంత్ కంటే ముందు శ్రేయాస్ అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ టీమ్ రూ.26.75 కోట్లకు దక్కించుకుంది. శ్రేయాస్ అయ్యర్ కోసం పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు పోటీపడ్డాయి. వేలం రూ.7.5 కోట్లు దాటిన తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ పోటీలోకి వచ్చింది. రెండు జట్లు ధర పెంచుకుంటూ పోయాయి. దాంతో ఐపీఎల్ వేలంలో రూ.20 కోట్ల మార్క్ దాటిన తొలి భారత ప్లేయర్‌గా శ్రేయాస్ అయ్యర్ రికార్డు నెలకొల్పాడు. ఐపీఎల్ 2024లో మిచెల్ స్టార్క్ రూ.24.75 కోట్లు ధర పలికి అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డు క్రియేట్ చేశాడు. ఇప్పుడు ఆ రికార్డును శ్రేయాస్ అయ్యర్ బద్దలు కొట్టాడు. ఐపీఎల్‌లో రూ.25 కోట్ల మార్కు దాటిన మొదటి ఆటగాడిగా కూడా అయ్యర్ రికార్డు నెలకొల్పాడు. చివరికి పంజాబ్ కింగ్స్ జట్టు శ్రేయాస్ అయ్యర్‌ను రూ.26.75 కోట్లకు దక్కించుకుంది. దాంతో స్టార్క్ రికార్డు బద్ధలైంది. ఆ తర్వాత కాసేపటికే శ్రేయాస్ అయ్యర్ రికార్డును రిషబ్ పంత్ బద్ధలు కొట్టాడు. కాగా, ఈసారి వేలంలో మిచెల్ స్టార్క్ ధర ఘోరంగా పడిపోయింది. గత ఐపీఎల్‌లో రూ.24.75 కోట్ల ధర పలికిన స్టార్క్ ఈసారి 11.75 కోట్లకు అమ్ముడుపోయాడు.

# సర్వేలో డేటా ఎంట్రీ కీలకం

డోర్ లాక్, వలసలు వారి వివరాలను సేకరించాలి

ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

సమగ్ర కుటుంబ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్


02


02

## హైదరాబాద్‌లో అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ..

ర్యాలీ తేదీలు, వేదిక ఖరారు

డిసెంబర్ 8 నుంచి 16 వరకు హైదరాబాద్, గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో ర్యాలీ..

# ఆ రోజును తెలంగాణ మర్చిపోదు

రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన దీక్ష మైలు రాయిగా ఉంది

అందుకే నవంబర్ 29న దీక్ష దివస్ చేసుకుంటున్నాం

తెలంగాణ రాకముందు ఉన్న పరిస్థితులు మళ్లీ ఏర్పడ్డాయి

నవంబర్ 29న 33 జిల్లాల్లో దీక్ష దివస్ చేయబోతున్నాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**
ఈనెల 29వ తేదీని తెలంగాణ ప్రజలు మరిచిపోలేని రోజని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ చేసిన దీక్ష మైలు రాయిగా ఉందన్నారు. అందుకే నవంబర్ 29 దీక్ష దివస్ చేసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాకముందు ఉన్న పరిస్థితులు మళ్లీ ఏర్పడ్డాయన్నారు. ఆరోజు తెలంగాణ కోసం దీక్ష చేస్తే... ఇప్పుడు కాంగ్రెస్ అరాచకాలపై మరోసారి దీక్షలు చేయాలని అనుకుంటున్నామన్నారు. నవంబర్ 29 నాడు 33 జిల్లాలో దీక్ష దివస్ చేయబోతున్నామన్నారు. ప్రతి జిల్లాలో సీనియర్ నాయకులు పాల్గొంటారన్నారు. డిసెంబరు 9న మేడ్చల్ లో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు అందరం పాల్గొంటామన్నారు. నవంబర్ 29 న

మిగతా 2లో..

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి నోటీసులు..

ఈ నెల 9న దళితబంధు డబ్బులు విడుదల చేయాలని ధర్నా, రాస్తారోకో

అనుమతులు తీసుకోకుండానే ప్రజలకి అసౌకర్యం కలిగించారని కేసు



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**
బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. దళితుల బంధు రెండో విడత డబ్బులు విడుదల చేయాలని కౌశిక్ రెడ్డి ఈ నెల 9న హుజూరాబాద్ లో ధర్నా, నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. అయితే కౌశిక్ రెడ్డి ధర్నాకు, నిరసనకు ఎలాంటి అనుమతి తీసుకోకపోవడం వివాదాస్పదమైంది. మిగతా 2లో..


02

## అన్నారం ఐకేపీ కేంద్రం వద్ద ఉద్రిక్తత..

- ధాన్యం బాగాలేదని వెనక్కి పంపిన మిల్లు యాజమాన్యం
- మనస్థాపంతో కొనుగోలు కేంద్రం వద్ద రైతు దంపతులు ఆత్మహత్యాయత్నం
- సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఘటన



## మా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు..

- సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు
- 44 ఏళ్ల క్రితం మా నాన్న నిర్మించిన ఇంట్లోనే ఉంటున్నాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

02

## అధికారం పోయిందని బీఆర్ఎస్ నేతలు ఏడుస్తున్నారు

బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు అల్లాడిపోయారు

ఏడాదిలోనే మేం వేలాది మందికి ఉద్యోగాలు ఇచ్చినం

మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

మంత్రి శ్రీధర్‌బాబు


02


02

## సినీ నటుడు అలీకి నోటీసులు

- అనుమతి లేకుండా ఫామ్‌హౌస్‌లో నిర్మాణాలు
- నోటీసులు ఇచ్చిన ఎక్‌మామిడి పంచాయతీ అధికారులు
- నిర్మాణాలు ఆపివేయాలని ఆదేశాలు

## 'మహా' ఓటమి తర్వాతైనా మారండి

మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బాగా బుద్ధిచెప్పారు

లగచర్లలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని రేవంత్ అబద్ధం చెబుతున్నారు

అక్కడికి నేతలెవరూ వెళ్లకుండా అడ్డుకొంటున్నారు

సీఎం రేవంత్ లగచర్లకు వెళ్లి అక్కడి ప్రజలతో మాట్లాడాలి

మాజీ మంత్రి హరీశ్‌రావు


02



## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి నోటీసులు..

(మొదటి పేజీ తరువాయి)

అనుమతి లేకుండా ధర్నా, నిరసనలు చేపట్టినందుకు గాను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, బీ ఆర్ఎస్ నేతలపై బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 35(3) కింద పోలీసులు కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముందుంటున్నారు. బొగ్గు బూడిద రవాణాలో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనా విధానాలను కూడా అసెంబ్లీ లోపల, బయట, మీడియా సమావేశాల్లో విపక్షాలు తరచూ విమర్శిస్తున్నాయి. ఎమ్మెల్యే ఫిరాయింపు వివాదంలో కౌశిక్ రెడ్డి స్వయంగా అరికపూడి గాంధీకి సవాళ్ల వివాదం సాగింది. కోర్టులో పిటిషన్ కూడా వేశారు.



## ఆ రోజును తెలంగాణ మర్చిపోదు

(మొదటి పేజీ తరువాయి)

నిమ్స్ ఆసుపత్రిలో కూడా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కేసీఆర్ ఎక్కడా పాల్గొనరు.. కానీ ఆయన స్ఫూర్తి తోనే దీక్ష దివస్ చేస్తామన్నారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడి స్వ రాష్ట్ర సాధనకు బలమైన పునాది పడిందన్నారు. ఈ నిరాహార దీక్ష యావత్ భారత రాజకీయ వ్యవస్థను కుదిపేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వమే ప్రకటించేలా చేసిందన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. ఈ నెల 29న కరీంనగర్ లో జరిగే దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొననున్నారని, ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# అన్నారం ఐకేపీ కేంద్రం వద్ద ఉద్రిక్తత..



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. ఈనేపథ్యంలో ఐకేపీ కేంద్రంలో నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు చేసి ఎగుమతి చేసిన ధాన్యాన్ని కోదాడ రైస్ మిల్లర్ దిగుమతి చేయకుండా ఐకేపీ కేంద్రానికి తిరిగి పంపారు. దీంతో తీవ్ర మనస్తాపంతో ఓ రైతు దంపతులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం అన్నారంలో చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. తుంగతుర్తి మండలం చౌళ్లతండాకు చెందిన గుగులోతు కీమా నాయక్, పున్నమ్మ దంపతులు అన్నారం గ్రామానికి చెందిన గోగుల రామకృష్ణకు చెందిన భూమిని కౌలుకు తీసుకుని వరి సాగు చేశారు. పండించిన ధాన్యాన్ని ఈనెల మొదటి వారంలో అన్నారం ఐకేపీ కేంద్రానికి పంపించారు. ఎండబెట్టి, తూర్పారబెట్టాక చేసిన తర్వాత వరిలో తేమ శాతం, నాణ్యతను ఏఈవో పరిశీలించి కొనుగోలుకు ఎంపిక చేశారు. ఈ నెల 16న కాంటా వేశారు. కీమాకు చెందిన 425 బస్తాలు, మరో ఇద్దరు రైతులకు చెందిన 263 బస్తాలు కలిపి మొత్తం 688 బస్తాలను ఈ నెల 17న లారీలో ఎగుమతి చేసి కోదాడలోని వెంకటరమణ రైస్ మిల్లుకు ఎగుమతి చేశారు. వరి ధాన్యం నల్లగా ఉందని, దించలేదని మిల్లు నిర్వాహకులు ఈ నెల 18న ఐకేపీ కేంద్రానికి సమాచారం అందించారు. రైతు కీమా, ఐకేపీ నిర్వాహకులు మిల్లుకు వెళ్లి అడగ్గా వడ్లు బాగోలేదని బస్తాకు మూడు కిలోలు తగ్గిస్తామని మిల్లు నిర్వాహకులు తెలిపారు. రైతు కీమా అంగీకరించడానికి నిరాకరించాడు.. తరుగు తగ్గించకుండా దించమని వారిని వేడుకున్నాడు, కానీ మిల్లు మేనేజర్ అంగీకరించలేదు. తరుగుతీస్తే తాను ఒప్పుకునేది లేదని రైతు తిరిగి వచ్చాడు. మిల్లు నిర్వాహకులు శనివారం ఉదయం ధాన్యాన్ని దించకుండానే ఐకేపీ కేంద్రానికి తిరిగి పంపించారు. ధాన్యం లారీ తిరిగి వచ్చిందని ఐకేపీ నిర్వాహకులు చెప్పారు. దీంతో రైతు కీమా దంపతులు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద లారీ వద్దకు రైతు కీమా దంపతులు వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఒంటిపై పెట్రోలు పోసుకుంటున్న సమయంలో సెంటర్‌లోని తోటి రైతులు వారిని చూసి వారి చేతుల్లోని పెట్రోల్ డబ్బాను లాక్కున్నారు. దీంతో వారు స్థానిక తహసీల్దార్ దయానందంకు ఫిర్యాదు చేశారు. వెంటనే తహసీల్దార్ డీటీ కంట్లమయ్య, ఏఓ బాలకృష్ణ, ఏపీఎం రాంబాబు ఐకేపీ సెంటర్‌కు చేరుకున్నారు. రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో మిల్లు యాజమాన్యంతో మాట్లాడి నష్టపోకుండా తిరిగి మిల్లుకు దింపేందుకు పంపించారు. ఆ మిల్లుకు పంపిన ధాన్యానికి బస్తాకు కిలో చొప్పున కోత విధిస్తున్నట్లు చెబుతున్నారు.

# సర్వేలో డేటా ఎంట్రీ కీలకం

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



సమగ్ర సర్వేలో డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాంచీ నుంచి ఉన్నతాధికారులు, కలెక్టర్లతో సమగ్ర కుటుంబ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ లో భట్టి విక్రమార్క మాట్లాడారు. డోర్ లాక్, వలసలు వారి వివరాలను సేకరించాలని ఉన్నతాధికారులు, కలెక్టర్లకు ఆదేశించారు. సమగ్ర సర్వే లో డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైందని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని అధికారులకు తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధకరించుకోవాలని సూచించారు. అంతేకాకుండా.. వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధీకరించుకోవాలి అని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని గుర్తు చేశారు. ఈ పాఠశాలలో ఆహారం మరియు పరిశుభ్రతపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.



## మా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు..

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

తన ఇల్లు విషయంలో వస్తున్న వార్తలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. మధురానగర్‌లో తన ఇల్లు బఫర్ జోన్‌లో ఉందంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. ఈ అంశంపై ఆయన స్పందిస్తూ.. 'సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు. 44 ఏళ్ల క్రితం మా నాన్న నిర్మించిన ఇంట్లోనే ఉంటున్నాం. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. ఒకప్పటి పెద్ద చెరువునే 25 ఏళ్ల క్రితం కృష్ణకాంత్ పార్కుగా మార్చారు. కృష్ణకాంత్ పార్క్‌కు మా ఇంటికి మధ్య వేలాది ఇళ్లు ఉన్నాయి. చెరువు కట్టకు దిగువన 10 మీటర్లు దాటితే బఫర్ జోన్‌పరిధిలోకి రావు. మా ఇల్లు చెరువు కట్టకు దాదాపు కిలోమీటర్ దూరంలో ఉంది' అని రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు..

## 'మహా' ఓటమి తర్వాతైనా మారండి

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాతైనా కాంగ్రెస్ పార్టీ మారాలని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలోని లగచర్లకు నేతలెవరూ వెళ్లకుండా అడ్డుకొంటున్నారని, తెలంగాణలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు. లగచర్లలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని సీఎం అబద్ధాలు చెబుతున్నారు. ఫార్మా సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు జులై 19న గెజిట్ విడుదల చేశారు. ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో పారిశ్రామిక కారిడార్ అని మాట మార్చారు. నిజాన్ని నిర్భయంగా అంగీకరించి పాత గెజిట్‌ను ఉపసంహరించుకోండి' అని సూచించారు. 'పారిశ్రామిక కారిడార్ పేరుతో కొత్త గెజిట్ విడుదల చేస్తేనే ప్రజలు నమ్ముతారు. సీఎం రేవంత్ లగచర్లకు వెళ్లి అక్కడి ప్రజలతో మాట్లాడాలి. అంతే తప్ప పోలీసులను ఉపయోగించి అక్రమ కేసులు పెడితే కుదరదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గతంలో గోబెల్స్ ప్రచారం చేశారు. ఇప్పుడేమో కాళేశ్వరం నుంచి 20 టీఎంసీల మంచినీటిని హైదరాబాద్‌కు తీసుకెళ్తామని చెప్పి టెండర్లు పిలవాలంటున్నారు. కాళేశ్వరం కూలిపోతే.. మరి 20 టీఎంసీలు ఎలా తీసుకెళ్తామంటున్నారు?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.



## లగచర్ల రైతులను విచారించిన ఎన్‌హెచ్ఆర్‌సీ

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ఇటీవల వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో భూసేకరణ సభ హింసాత్మకంగా మారడం తెలిసిందే. రైతులు, గ్రామస్తులు జిల్లా కలెక్టర్ పై దాడి చేశారు. దాంతో రైతులపై పోలీసు కేసులు నమోదు కాగా, అరెస్టైన రైతులు ప్రస్తుతం సంగారెడ్డి జైలులో ఉన్నారు. కాగా, ఈ వివాదాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకుంది. ఈ క్రమంలో, ఆదివారం సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులను కలిసిన ఎన్ హెచ్ఆర్‌సీ ప్రతినిధులు విచారణ జరిపారు. ఈ విచారణ కొద్ది సేపటి కిందట ముగిసింది. ఎన్ హెచ్ఆర్ సీ డిప్యూటీ రిజిస్ట్రార్ ముఖేశ్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులు, వికారాబాద్ జిల్లా అధికారులు ఈ విచారణలో పాలుపంచుకున్నారు. ఈ మధ్యాహ్నం ప్రారంభమైన విచారణ దాదాపు 5 గంటల పాటు సాగింది. లగచర్ల కేసులో పూర్తి విచారణ చేపట్టాలని ఎన్ హెచ్ఆర్ సీ నిర్ణయించింది. ఈ విచారణ ఈ నెల 26 వరకు కొనసాగనుంది.

# హైదరాబాద్‌లో అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ..

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ఆర్మీలో చేరి దేశానికి సేవ చేయాలనుకునే రాష్ట్ర యువతకు శుభవార్త. తెలంగాణలో అగ్నివీరుల రిక్రూట్‌మెంట్ ర్యాలీ తేదీలు, వేదిక ఖరారయ్యాయి. డిసెంబర్ 8 నుంచి 16 వరకు హైదరాబాద్, గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో ర్యాలీలు నిర్వహించబడుతుందని రిక్రూట్‌మెంట్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. 33 జిల్లాల నుంచి అభ్యర్థులు ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్, స్టోర్ కీపర్ విభాగాల్లో 10వ తరగతి ఉత్తీర్ణత, 8వ తరగతి ఉత్తీర్ణత అనే విభాగాల్లో ర్యాలీ నిర్వహించనున్నట్లు వివరించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి నుండి మహిళా మిలిటరీ పోలీసు (డబ్ల్యుఎంపి) పోస్టుల కోసం అభ్యర్థులు అన్ని పత్రాలను ర్యాలీ స్థలానికి తీసుకురావాలని తెలిపింది. నియామక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు. అయితే.. డబ్బులు ఇస్తే రిక్రూట్‌మెంట్ ర్యాలీలో ఉత్తీర్ణత సాధిస్తామని ఎవరైనా చెప్పినా నమ్మవద్దని అధికారులు యువతకు సూచించారు. మోసపూరిత హామీల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఉత్తీర్ణత లేదా నమోదు చేసుకోవడానికి సహాయం చేస్తామని హామీ ఇచ్చే ట్వీట్లు లేదా స్కామర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అభ్యర్థులను హెచ్చరించింది. అభ్యర్థులకు ఏమైనా సందేహం ఉంటే రిక్రూట్‌మెంట్ కార్యాలయం ఫోన్ నంబర్‌లను 04027740059, 27740205 సంప్రదించాలని సూచించారు.



# అధికారం పోయిందని బీఆర్ఎస్ నేతలు ఏడుస్తున్నారు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**


పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక శివారులో పత్తిపాక రిజర్వాయర్ స్థలాన్ని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి ఏడాది గడవనే లేదు అంతలోనే అల్లావుద్దీన్ అద్భుతదీపంలా పనిచేయాలని ప్రజల్లో నూరిపోస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. అధికారం పోయిందని బీఆర్ఎస్ నాయకులు ప్రతిరోజు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏడుస్తున్నారని, గత బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక అల్లాడిపోయారన్నారు. ఏడాదిలోనే నిరుద్యోగులకు వేలాది మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది అన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని, సంక్షేమ పథకాలు ప్రజలకు ఇవ్వద్దని బీఆర్ఎస్ నాయకులు సంకల్ప దీక్ష చేపడతారా అని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రాజెక్టులు, రిజర్వాయర్లు నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని, పది నెలల్లో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇచ్చామన్నారు మంత్రి శ్రీధర్ బాబు. అంతేకాకుండా..'మాకు సలహాలు ఇవ్వడానికి ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ పార్టీకి హృదయం ఉండాలి. బీఆర్ఎస్ పార్టీ నడిపించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ. సోనియా గాంధీ ఆలోచనల్లో విద్యా వైద్యం రైతులకు సాగునీరు వంటివి ఇవ్వడమే సోనియా గాంధీ లక్ష్యం. మేము ఇచ్చిన ప్రజా వాగ్దానాలు తప్పకుండా నెరవేరుస్తాం. గతంలో హరీష్‌రావు పత్తిపాకలో పల్లె నిద్ర చేసి రిజర్వాయర్ నిర్మిస్తానని చెప్పి నిర్మించలేక అబద్ధాలు చెప్పాడు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం అయితే ధర్మపురి పెద్దపల్లి నియోజకవర్గంలోని భూములు సస్యశ్యామలం అవుతాయి' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.



## సినీ నటుడు అలీకి నోటీసులు



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



సినీనటుడు అలీకి వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలం ఎక్‌మామిడి గ్రామ పంచాయతీ నోటీసులు ఇచ్చింది. అనుమతి లేకుండా ఫామ్‌హౌస్‌లో నిర్మాణాలు చేస్తున్నారని అందులో పేర్కొంది. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభారాణి ఆయనకు నోటీసులు జారీ చేశారు. నిర్మాణాలు ఆపివేయాలని సూచించారు. ఎక్‌మామిడి రెవెన్యూ పరిధి సర్వే నెంబరు 345లోని ఫామ్‌హౌస్‌లో నిర్మాణాలకు సంబంధించి పత్రాలను సమర్పించి అనుమతులు పొందాలంటూ గతంలోనే అలీకి నోటీసులు ఇచ్చారు. ఆయన స్పందించకపోడంతో తాజాగా మళ్లీ రెండోసారి పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. సంబంధించిన ధ్రువపత్రాలను సమర్పించి అనుమతులు పొందాలని సూచించారు. లేని పక్షంలో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.





ప్రజాభూమి



# ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:**

మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ఆదివారం రోజున శ్రీ సాయి కంటి దవాఖానా గంగాధర ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.గ్రామం నుండి కంటి ఆపరేషన్ కొరకు 15 మందిని హైదరాబాదులోని పుష్ప గిరి కంటి దవాఖానకు పంపడం జరుగుతుందని డాక్టర్ సదయ్య తెలిపారు.పుష్పగిరి కంటి దవాఖాన లో వీరికి ఉచిత మోతి బిందు(కంటి పొర) ఆపరేషన్లు ఉచితంగా చేపడుతుందన్నారు.వీరికి ఉచితంగా ఆపరేషన్, మందులు ఇవ్వబడును, దాంతో పాటుగా ఉచిత భోజనం ఉచిత రవాణా వసతి కలదని డాక్టర్ సదయ్య తెలిపారు.ఈ అవకాశాన్ని గంగాధర మండల పరిసర ప్రాంత ప్రజలు ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలన్నారు.





# ఘనంగా రేణుకా ఎల్లమ్మ కళ్యాణం

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండలం లోనీ పర్లపెల్లి గ్రామంలో గౌడ కులస్తుల సమక్షంలో జరుగుతున్నటువంటి శ్రీ రేనుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మండలద్యక్షుడు మొరపల్లి రమణా రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులను పర్లపెల్లి గ్రామ గౌడ సోదరుల ఆహ్వానం మొరకు రేణిక ఎల్లమ్మ తల్లిని దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ సోదరులు శాలువాతో సత్కరించి సన్మానించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొరపల్లి రమణారెడ్డి పోలంపల్లి మాజీ తాజా ఎంపీటీసీ బండారి రమేష్. కరీంనగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోగురి నరసింహారెడ్డి. స్థానిక నాయకులు గొట్టిముక్కుల సంపత్ రెడ్డి. పర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మరియు నాయకులు బుర్ర అజయ్ గౌడ్.పర్లపల్లి గ్రామ గౌడ కులస్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిద్దాం
- జగిత్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిన కేసీఆర్
- అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదు
- ఎమ్మెల్సీ కవిత
- పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారిన ఎమ్మెల్యే సంజయ్ ను ప్రజలు క్షమించరు
- జగిత్యాల నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలతో ఎమ్మెల్సీ కవిత
- బీసీ నాయకులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం..
- రేపు ఉదయం 11 గంటలకు కులగణన కమిషన్ కు రిపోర్ట్ అందజేయనున్న ఎమ్మెల్సీ కవిత



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ :**

భారత దేశ చరిత్రలోనే అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారిన వ్యక్తులను ప్రజలు క్షమించరని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేసారు. బంజారాహిల్స్ లోని నివాసంలో జగిత్యాల నియోజకవర్గ నాయకులతో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. రేపు ఉదయం 11 గంటలకు కులగణన కమిషన్ కు రిపోర్ట్ అందజేయనున్న నేపథ్యంలో, బీసీ సంఘాల నాయకులతో నూ ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు.

**జగిత్యాలతో ఆత్మీయ అనుబంధం**

జగిత్యాలకు, నాకు ఆత్మయ అనుబంధం ఉందన్నారు ఎమ్మెల్సీ కవిత. 2014 లో నిజామాబాద్ ఎంపీగా తాను గెలిచినా, జగిత్యాల ఎమ్మెల్యేగా సంజయ్ కుమార్ ఓడిపోయారని, కానీ పార్టీలకు అతీతంగా, వచ్చిన తెలంగాణను అభివృద్ధి చేసుకువాలని, కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నా, అభివృద్ధిలో జగిత్యాల వెనకబడొద్దు అనే ఆదేశాలను కేసీఆర్ ఇచ్చారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే చిన్న జిల్లాలు ఏర్పాటు చేసుకోవాలి, చిన్న జిల్లాల ద్వారానే ఎక్కువ అభివృద్ధి జరుగుతుంది, గ్రామాల్లో ఉన్న ప్రతి పేద వ్యక్తికి కూడా తెలంగాణ సాధించిన ఫలితం అందుతుందని కేసీఆర్ తెలంగాణ ఉద్యమం రోజుల్లోనే చెప్పేవారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్, జగిత్యాల జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు, హైదరాబాద్ తరువాత ఎక్కువ సంఖ్యలో, 4,500 డబుల్ బెడ్ రూం ఇండ్లు జగిత్యాలకే కేటాయించి ప్రత్యేక శ్రద్ధ చూపెట్టారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

**నాయకులు పార్టీ మారినా.. కార్యకర్తలు పార్టీతోనే**

ప్రస్తుతం పార్టీ మారిన ఎమ్మెల్యే సంజయ్, అప్పుడు ఎమ్మెల్యే కాకపోయినా, పార్టీ ప్రతి కార్యక్రమంలో వేదిక పైకి తీసుకొచ్చి, కాబోయే ఎమ్మెల్యే అంటూ ఐదు సంవత్సరాల పాటు ప్రతి గ్రామంలో చెప్పామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఓడిపోయినా వదిలేయకుండా గౌరవంగా చూసుకుంటామనే సందేశం ఇచ్చిన సభ్యత గల పార్టీ బీఆర్ఎస్ అన్నారు ఎమ్మెల్సీ కవిత. ఆనాడు జగిత్యాల ఎమ్మెల్యేగా ఉన్న జీవన్ రెడ్డి ఎన్ని ఆకృత్యాలు, ఆఘాయిత్యాలు చేసినా, బీఆర్ఎస్ కార్యకర్తలంతా ముందుండి కొట్లాడారు కాబట్టే, జగిత్యాలలో గులాబీ జెండా ఎగిరిందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. నాయకులు పార్టీలు మారినా, కార్యకర్తలు పార్టీలోనే ఉంటారని చెప్పడానికి మంచి ఉదాహరణ జగిత్యాల నియోజకవర్గం అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

**పార్టీ మారిన వ్యక్తులను ప్రజలకు క్షమించరు**

ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీకి మారిపోయినప్పుడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళ్తే అర్థముండేదని, కానీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా గోడ మీద పిల్లిలాగ ఉండటం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడం లాంటిదని ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. అలాంటి వ్యక్తులను ప్రజలు క్షమించరని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేసారు. ఎమ్మెల్యే పదవిని అడ్డు పెట్టుకోవడం పిరికితనమని, అలాంటి నాయకులు బీఆర్ఎస్ కు అవసరం లేదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేసారు. గులాబీ జెండా అంటేనే గుండె ధైర్యం, గులాబీ జెండా అంటేనే ఉద్యమ పిడికిలి అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. పిరికివాళ్లు, పదవుల వ్యామోహం ఉన్న వాళ్లు బీఆర్ఎస్ పార్టీకి అవసరం లేదన్నారు ఎమ్మెల్సీ కవిత.

**స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని, పార్టీ నుండి కార్యకర్తలకు, స్థానిక నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్సీ కవిత భరోసానిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఎమ్మెల్యే పార్టీ మారారనే అంశంతో సంబంధం లేకుండా గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని ఎమ్మెల్సీ కవిత ఆకాంక్షించారు.

**పది నెలల్లోనే ప్రజా వ్యతిరేకత**

భారత దేశ చరిత్రలో అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేకపోతోందని, వాళ్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంకా ప్రారంభించలేదని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు ఎమ్మెల్సీ కవిత.

**సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం**

ప్రతి గ్రామంలో వాట్సాప్ గ్రూప్ లు, సోషల్ మీడియా సిద్ధం చేసుకోవాలని, కేసీఆర్ హయంలో ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అనే అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు.కరెంటు కోతలు, రైతు భరోసా, మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వకుండా ఎలా మోసం చేసారనే అంశాలను ఇప్పటినుండే చెప్పాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్సీ కవిత సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలను తీసుకొని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జగిత్యాలలో మెజారిటీ సీట్లు గెలిచేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్సీ కవిత పార్టీ నేతలకు సూచించారు. నీ కోసం తపించిన బిడ్డ కష్టాల్లో ఉండి, జైల్లో ఉన్నప్పుడు పార్టీ మారిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్,రాజకీయాలకు మచ్చ తెచ్చారని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు, జెడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్, స్థానిక నేతలు పాల్గొన్నారు

**బీసీ నాయకులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం**

బీసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. యునైటెడ్ పులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి మరియు బీసీ కుల సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. రేపు ఉదయం 11 గంటలకు కులగణన కమిషన్ కు ఎమ్మెల్సీ కవిత రిపోర్ట్ అందజేయనున్నారు. జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, బీసీ నేతలు గట్టు రాంచందర్ రావు, బొల్లా శివ శంకర్ , ఆలకుంట హరి, ఉపేందర్, మఠం భిక్షపతి, రాజారాం యాదవ్, దావ సురేష్ ఈ సమావేశంలో పాల్గొన్నారు...

# రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు ఆపి కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలి

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్**

**ప్రజాభూమిప్రతిని,ధిగంభీరావుపేట :**



గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ చౌక వారు విమర్శలు ఆపి కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి తన పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు నిన్నటి రోజున బండి సంజయ్ గంభీరావుపేట మండల పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు గంభీరావుపేట మల్లారెడ్డి పేట గ్రామాల మధ్య నిర్మించిన బ్రిడ్జి నిర్మాణంలో ప్రభుత్వం వాటా 40 శాతం ఉందా లేదా అదేవిధంగా కోరుట్ల పేట గ్రామం నుంచి లింగన్నపేట గ్రామం వరకు వేసిన డబల్ రోడ్డులో రాష్ట్ర ప్రభుత్వం వాటా 40 శాతం ఉందా లేదా బండి సంజయ్ ప్రజలకు సమాధానం చెప్పాలని తెలిపారు .అదేవిధంగా బండి సంజయ్ ఆరు గ్యారెంటీ ల గురించి ప్రస్తావిస్తే నవ్వాలో ఏడువాల్లో అర్థంకాని పరిస్థితి ఏర్పడిందని గత 11 మాసాల క్రితం రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలన్నీ నెరవేర్చుతూ ప్రజల ఆశీర్వాదాలతో ముందుకెళ్తున్నటువంటి తరుణం లోపట జీర్ణించుకోలేని బండి సంజయ్ హామీల మీద మాట్లాడడం హాస్యాస్పదమని ఇచ్చిన హామీలలో మొట్టమొదటగా తెలంగాణ ఆడపడుచుల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అదే విధంగా కేంద్ర ప్రభుత్వం మహిళలకు అవసరమైనటువంటి గ్యాస్ ధరలు అమాంతం 1200 కు చేర్చితే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ప్రతి ఆడపడుచుకి కేవలం 500 కే గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం అందిస్తుందని అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి గృహానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించినటువంటి ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వతంత్ర భారత దేశంలో చరిత్రలో నిలిచిపోయే విధంగా తెలంగాణ రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అదేవిధంగా కేవలం 11 మాసాల కాలంలో చేశారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన తుమ్మనపల్లి

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ కార్పొరేటర్ సల్ల శారద రవీందర్ తల్లి సల్ల కళావతి ఇటీవల చనిపోగా, మాజీ వైస్ ఎంపీపీ,సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు ఆదివారం పరామర్శించారు. అలాగే తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పొట్ట శ్రీనివాస్ యాదవ్ తమ్ముడు రమేష్ అనారోగ్యంతో మృతిచెందగా.. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్ , గ్రామశాఖ అధ్యక్షుడు తూముల శ్రీనివాస్ నాయి, ప్రధాన కార్యదర్శి సుధగోని శ్రీనివాస్ గౌడ్, బుర్ర కనకయ్య గౌడ్, జేజల సంపత్, తాళ్లపల్లి కిరణ్ గౌడ్, రావుల కృష్ణ గౌడ్, గుంటి శ్రీనివాస్, గుంటి మధుకర్, బుర్ర వెంకటేష్ గౌడ్, గుంటి నవీన్ ఆయన వెంట ఉన్నారు.




# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్

**ప్రజా భూమి ప్రతినిధి బెజ్జంకి:**

బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్,వీరాపూర్ గ్రామాల్లోఇటీవల మరణించిన తాడూరి వెంకట్ రెడ్డి,మహంకాళి సంపత్ ల కుటుంబ సభ్యులను పరామర్శించిన మానకొండూర్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు డా.రసమయి బాలకిషన్.బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరితో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్,కనగండ్ల తిరుపతి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ముక్కిస తిరుపతి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కిస తిరుపతి రెడ్డి,మిట్టపెల్లి మహేందర్ రెడ్డి,రేవోజు రాజయ్య,దేవేందర్ రెడ్డి,కనకయ్య తదితరులు కలరు.



# అంబేద్కర్ కి వినతి పత్రం అందించిన మాజీ సర్పంచులు

**ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:**

రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని లేదంటే పోరుబాటకు సిద్ధమని కరీంనగర్ జిల్లా తాజా మాజీ సర్పంచుల జేఏసీ అధ్యక్షుడు జోగు లక్ష్మీరాజం(సాగర్) అన్నారు. గంగాధర మండల కేంద్రంలోని మధుర నగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తాజా మాజీ సర్పంచులు పూలమాలవేసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం పాత్రికేయ సమావేశంలో కరీంనగర్ జిల్లా తాజా మాజీ సర్పంచుల జేఏసీ అధ్యక్షుడు జోగు లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ సర్పంచులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని లేనియెడల పోరుబాటుకు సిద్ధమని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో గ్రామాలే పట్టుకొమ్మలని అలాంటి గ్రామాలను అభివృద్ధి చెందడంలో సర్పంచుల పాత్ర ఉందని, గ్రామ అభివృద్ధి కోసం తాము ఎన్నో అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేశామని తెలిపారు. అప్పుల భారంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. అప్పులు ఎక్కువ అవడం వల్ల ఆర్థిక భారంతో మనోవేదనకు గురైనట్లు తెలిపారు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు జరగబోయే స్థానిక ఎలక్షన్లకు ముందు పెండింగ్ బిల్లులు చెల్లించి ఎలక్షన్లకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు చెల్లించని బిల్లులను వెంటనే చెల్లించాలని రేపు కరీంనగర్ జిల్లాలో కలెక్టర్ ముట్టడి కార్యక్రమానికి జిల్లా సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఇప్పటివరకు శాంతి యుతంగా ఉన్నామని బిల్లులు చెల్లించని యెడల తాము పోరుబాటకు సిద్ధమని తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు నవీన్ రావు, మల్లేశం, దామోదర్, నజీర్, గంగాధర్ నాయకులు అంజి, ఆదిమల్లు తదితరులు పాల్గొన్నారు



# అక్రమరవాణాకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్ రిమాండ్ కి తరలింపు

**ప్రజా భూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా:**

రాజన్న సిరిసిల్ల జిల్లా లో గత నాలుగు సంవత్సరాలు ఒక ముఠాగా ఏర్పడి జిల్లాలో ప్రభుత్వ రేషన్ బియ్యం ప్రజలకు అంధకుండా పక్కాదారి పట్టిస్తున్నా గుగులోతు పాండు అనే వ్యక్తిని ఇల్లంతకుంట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు జిల్లా ఎస్పీ గారు ఆదివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.నిందితుని వివరాలు 1. గుగులోతు పాండు s/o లక్ష్మణ్, 48yrs, కులము :లంబాడి r/o వట్టిపల్లె, జగదేవపూర్ మండలం సిద్ధిపేట జిల్లా. ప్రస్తుత నివాసం జిల్లెల్ల, తంగళ్లపల్లి మండలం.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండలం వట్టిపల్లె కు చెందిన గుగులోతు పాండు బతుకుదేరువు నిమిత్తం సిరిసిల్ల జిల్లా జిల్లెల్లకు 15 సంవత్సరాల క్రితం వచ్చి ఇక్కడ స్థిరపడి గత 45 సంవత్సరాల నుండి కొంత మందితో ఒక ముఠాగా ఏర్పడి రేషన్ బియ్యం దందా నిర్వహిస్తూ వ్యాపరిలా ఏదిగాడు. జిల్లాలోని పలు మండలాలలో తిరిగి రేషన్ బియ్యం కొనుగోలు చేసి వాటిని పెద్ద మొత్తంలో మహారాష్ట్ర లాంటి ప్రాంతాలకు తరలుస్తూన్నాడు.పాండు మీద రాజన్న సిరిసిల్ల జిల్లాలో.ముస్తాబాద్,తంగళ్ళపల్లి,సిరిసిల్ల టౌన్,ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లలో 12 కేసులు, సిద్దిపేట జిల్లాలో 02 కేసు నమోదు




కాగా నిన్నటి రోజున నమ్మదగిన సమాచారం మేరకు ఇల్లంతకుంట మండలం కూనబోయినపల్లి గ్రామ శివారులో ఇల్లంతకుంట పోలీస్ వారు అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పి.డి.ఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలైన అరికట్టేందుకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్ డ్రైవ్ లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామని అన్నారు.పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పక్కదారి పట్టించిన, ప్రజల ఆహార భద్రతకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



## పెద్దమ్మ తల్లి జాతర కమిటీ చైర్మన్ గా పిట్టల శ్రీనివాస్ ఎన్నిక

**ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ పెద్దమ్మతల్లి జాతర కమిటీ చైర్మన్ గా పిట్టల శ్రీనివాస్ ఎన్నికయ్యారు.శనివారం రేకొండ గ్రామంలో జరిగిన ముదిరాజ్ సంఘం సమావేశం లో పెద్దమ్మతల్లి జాతర నిర్వహణ కమిటీని ఎన్నుకున్నట్లు చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు.కార్యదర్శిగా పిట్టల అంబదాస్,వైస్ చైర్మన్ గా కోలిపాక కుమార్ స్వామి ,ప్రధాన కార్యదర్శి తీగల చంద్రమౌళిలను ఎన్నుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. వచ్చేనెల డిసెంబర్ 17న పోచమ్మ బోనాలు,18న పెద్దమ్మతల్లి బోనాలు,19న పెద్దమ్మ తల్లి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీనివాస్ పేర్కొన్నారు.తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న కుల బంధువులకు,కుల పెద్దలకు జాతర కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



## ఆర్యవైశ్య జిల్లా కార్యవర్గ సభ్యుల నియామకం పట్ల రస బస

**ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్:**

ఆర్యవైశ్య మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షులు బుస దశరథం వివరిస్తున్న తీరుపై ముస్తాబాద్ మండల తాత్కాలిక అధ్యక్షులు కూర బిక్షపతి తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిబంధనలను ఏమాత్రం పాటించకుండా ,ఏకపక్ష నిర్ణయాలను తీసుకోవడం పట్ల పలు మండలంలోని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులను నియమించడంలో పలు మండలాల సంఘ సభ్యులకు చర్చించకుండానే నియమించడం పట్ల తీవ్రంగా మండిపడ్డారు. జిల్లా కార్యవర్గ సభ్యులను ఏకపక్షంగా నియమించడం పలు మండలాల సభ్యులకు మింగుడు పడటం లేదని నిబంధనల ప్రకారం జిల్లా అధ్యక్షులను నియమించాలంటే జిల్లాలోని ఉన్న మండలంలోని అధ్యక్షులను,సభ్యుల వివరణ తెలుసుకొని నియమించాల్సి ఉంటుంది.ఈ నిబంధనలను ఏమాత్రం పాటించకుండా బుస దశరథం ఏకపక్షంగా ఎంపిక చేశారు. ఆర్యవైశ్య సభ్యులను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్న క్షేత్రస్థాయి సభ్యులను నిర్లక్ష్యంగా వ్యవహరించడం సహించేది లేదని అన్నారు. ఏకపక్ష నియామకాల సమంజసం కాదని వారిని తొలగించి తిరిగి మరల మండల ఆర్యవైశ్య అధ్యక్షులను సభ్యులను వివరణ కోరి జిల్లా కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవాలని డిమాండ్ చేశారు.

# మాలల సింహగర్జన కరపత్రాలు ఆవిష్కరణ

**డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జనను విజయవంతం చేయండి**


**ప్రజా భూమి ప్రతినిధి, గంగాధర:**



మండల కేంద్రంలో డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం టిపిసిసి ఎస్సీ సెల్ సీనియర్ వైస్ చైర్మన్ వెన్న రాజ మల్లయ్య మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఆగస్టు 1న ఇచ్చిన తీర్పును నిరసిస్తూ డిసెంబర్ 1న పెరేడ్ గ్రౌండ్లో 10 లక్షల మందితో మాలల సింహ గర్జన చేపట్టామన్నారు. మాలల యొక్క ఆత్మ గౌరవం కోసం తెలంగాణ రాష్ట్రంలో మాలలు లేరని తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టడం కోసం మాలల శక్తి ప్రదర్శన చేయబోతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగినప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వ ప్రభుత్వ పథకాలు ఎవరు లబ్ధి పొందారో శ్వేత పత్రం విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలన్నారు. 2014 నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం 15% నుండి 22 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు జూన్2 2014 నుండి ఇప్పటివరకు వివిధ శాఖల పని చేస్తున్న ఉద్యోగుల వివరాలు కులాల వారిగా బహిర్గతం చేయాలన్నారు. 2014 నుండి నేటి వరకు గురుకుల, ఓవర్సీస్ విద్య రంగాల్లో లబ్ధి పొందిన మాల మాదిగల ఉపకులాల వారీగా లెక్కలతో ప్రభుత్వం చేతపత్రం విడుదల చేయాలన్నారు. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియ ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదో కేంద్ర ప్రభుత్వం మరియు బిజెపి పార్టీ సమాధానం చెప్పాలని అన్నారు. మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి నాంది పలకాలని రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై మాలలంతా ఏకం కావాలని అన్నారు. డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జనను ఉద్యోగులు, విద్యార్థులు, కర్షకులు, కార్మికులు, మహిళలు, మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, జర్నలిస్టులు,లక్షలాదిగా తరలివచ్చి మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాల మహానాడు నాయకులు మేడి అంజయ్య, కాడే శంకర్, తాళ్ల వెంకటేష్, గంట శ్రీనివాస్, తాళ్ళ సురేష్, తాళ్ళ శ్రీనివాస్,తాళ్ళ స్వామి, ముగ్గురం రమేష్, ఇరుకుల్ల యాదగిరి, నర్సయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి




**ప్రజా భూమి ప్రతినిధి:రాజన్న సిరిసిల్ల:**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సి.పి.ఓ. శ్రీనివాసా చారి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావుకు ఘన స్వాగతం

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండలం అలుగునూర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావుకు బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణుల ఆద్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం హుజూరాబాద్ లో జరిగే పార్టీ సమావేశానికి హరీష్ రావు హాజరవుతారని ఈ సందర్భంగా అలుగునూర్లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు జిల్లా అధ్యక్షుడు జీ వి.రామకృష్ణ రావు, కరీంనగర్ మేయర్ సునిల్ రావు, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,రావుల రమేష్,శాలువా కప్పి స్వాగతం పలికారు వారి వెంట బీ ఆర్ ఎస్ నాయకులు ఏకనదం,మదన రాజేందర్,ఖమ్మం కృష్ణా,తదితరులు పాల్గొన్నారు





## కేంద్రమంత్రిని అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**

వేములవాడ అర్బన్ మండలం సంకపల్లిలో బండి సంజయ్ పర్యటనలో కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. సంకేపల్లిలో సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించడానికి కేంద్రమంత్రి హాజర్యారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆయనకు వ్యతిరేకంగా నినదించారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు.




## క్రీడల్లో సత్తా చాటిన మిర్యాలగూడ గురుకులం విద్యార్థినీలు

**రాష్ట్ర స్థాయికి ఎంపికైన 15మంది విద్యార్థులు**
**అభినందించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం**

**ప్రజాభూమి ప్రతినిధి,మిర్యాలగూడ:**

మండల పరిధిలోని ఎస్టీ గురుకులం పాఠశాల విద్యార్థినీలు పలు రకాల క్రీడల్లో సత్తాచాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.అండర్19 విభాగంలో ఒక్క స్కూల్ నుంచే 15మంది ఎంపిక కావడంతో విద్యార్థినీలను పాఠశాల ప్రిన్సిపాల్ సరిత,వైస్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ,పీడీ సునీత,పీఈటీ నాగమణి,ఉపాధ్యాయుల బృందం అభినందించారు.మిర్యాలగూడలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీల్లో ఐదుగురు విద్యార్థినీలు పాల్గొనగా ముగ్గురు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అలాగే నల్గొండ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యోగా పోటీల్లో 8మంది పాల్గొనగా ఐదుగురు ,అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన హ్యాండ్ బాల్, సాఫ్ట్ బాల్ పోటీల్లో ఒక్కొక్కరుగా రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.అలాగే,భువనగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరిగిన వాలీబాల్ పోటీల్లో ఒకరు రాష్ట్ర జట్టులో స్థానం పొందారు. ఫుట్ బాల్ క్రీడలోనూ నలుగురు సత్తాచాటారు.వివిధ రకాల క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులను మిర్యాలగూడ మండల ప్రజలు అభినందిస్తున్నారు.




## నామాపూర్ లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రి బాయిపూలే విగ్రహావిష్కరణ

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

**ప్రజా భూమి ప్రతినిధి ముస్తాబాద్ :**

ముస్తాబాద్ మండల్ నామాపూర్ గ్రామంలో శ్రీ బాలాజీ రైస్ మిల్ చౌరస్తా వద్ద ఆదివారం ఆదర్శ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే సావిత్రి బాయి పూలే విగ్రహావిష్కరణ ముదిరాజ్ జెండా ఆవిష్కరణ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా విగ్ర ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా వివిధ ముదిరాజు నాయకులు కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు అని తెలిపారు.1873 సెప్టెంబరు 24న, పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు అని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు అని లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు అని తెలిపారు.అతని భార్య సావిత్రి బాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలబడ్డారని తెలిపారు.మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు అని,పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడని,అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడని అన్నారు.భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు అని తెలిపారు.విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జగన్మోహన్, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్, మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు గొడుగు శంకర్, నిమ్మల గోపాల్,ముదిరాజ్ సంఘ సభ్యులు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేలో డోర్ లాక్ ఉన్న ఇండ్ల వారికి మళ్ళీ అవకాశం కల్పించాలి

**సమగ్ర సర్వే లో సేకరించిన కుటుంబసభ్యుల సమాచారాన్ని భద్రపరచాలి**
**పోలాస నరేందర్,మాజీ అధ్యక్షులు.తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం**

**ప్రజా భూమి ప్రతినిధి,రాజన్న సిరిసిల్ల:**



సమగ్ర ఇంటింటి సర్వేలో విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ)కులం బదులు, కులవృత్తులుగా నమోదైన సంఖ్య మొత్తంను విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ)కుల సంఖ్యగా పరిగణించాలి.పోలాస నరేందర్,మాజీ అధ్యక్షులు.తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేలో ,సర్వే చేయు అధికారులు ఇండ్లకు వచ్చిన సమయంలో డోర్ లాక్ ఉండడం వలన వారి వివరాలు సర్వేలో నమోదు కాలేదు.డోర్ లాక్ వలన కొన్ని కుటుంబాలు సర్వే నమోదులో తప్పినట్లు తెలుస్తుంది.ఇప్పటి వరకు సర్వేలో నమోదు అయిన వారి వివరాలను అన్ లైన్ చేయడానికి కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కూడ ఇచ్చినట్లు తెలుస్తోంది. కనుక త్వరగా డోర్ లాక్ వలన తప్పిన కుటుంబ వివరాలను సర్వేలో చేర్చుటకు ప్రత్యేకించి మరొక మారు సర్వే కార్యక్రమాన్ని నిర్వహించుటకై ఏదేని కార్యాలయంలో గాని లేక ఏదేని ప్రాంతం లో గాని ఒక కౌంటర్ ను ఏర్పాటు చేస్తే,సమగ్ర సర్వేలో మళ్ళీ నమోదు చేసుకునే అవకాశం ఉండునని ,లేనిచో కొన్ని కుటుంబాలు వారి వివరాలను సమగ్ర సర్వేలో నమోదు చేసుకునే అవకాశం కోల్పోతారని తెలియజేస్తూ,ప్రత్యేక కౌంటర్ ఒకటి ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాను. ఇలా చేయడం వలన సంపూర్ణంగా సమగ్ర సర్వే జరిగినట్లు ఉంటుంది,అంతే కాకుండా కులగణన వివరాలు సర్వేలో పూర్తిగా నమోదై బీసీ జనాభా తెలుస్తుందని,బీసీ జనాభా ప్రాతిపతికపైన రిజర్వేషన్ల నిర్ణయము జరిగి,బీసీలకు.రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా, విద్య,ఉపాధి పరంగా న్యాయం జరుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాను.అలాగే సమగ్రసర్వేలో. సేకరించిన.సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వేలో వచ్చిన వివరాలను , సైబర్ నేరగాళ్లను దృష్టిలో ఉంచుకొని , సర్వే ద్వార సేకరించిన సమాచారాన్ని భద్రపరచాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.జిల్లాల వారీగా బీసీ కమిషన్ పక్షాన నిర్వహించిన సమావేశాలలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కి రాజకీయాలకు అతీతంగా వివిధ బీసీ కులసంఘాలు ఇచ్చిన వినతి పత్రాలలను పరిశీలనచేసి,వాటి పరిష్కారం చేయగలరని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటా కుటుంబ సభ్యుల కులగణన సమగ్ర సర్వే పారదర్శకంగా జరగాలని బీసీ కులాలు రాజకీయాలకు అతీతంగా కోరుకుంటున్నారు.ఎందుకంటే సమగ్ర సర్వేలో తేలిన బీసీ జనాభా పైననే బీసీ రిజర్వేషన్ల నిర్ణయం జరుగును. చివరగా ప్రభుత్వాన్ని కోరునది ఏమనగా,సర్వేలో తప్పి పోయిన కుటుంబాల సమాచారాన్ని మళ్ళీ సేకరించాలి,సేకరించిన సమాచారాన్ని భద్రపరచాలి,బీసీ కమిషన్ కు బీసీ సంఘాలు ఇచ్చిన వినతి పత్రాలను పరిశీలించి వాటి పరిష్కారం చేయాలి,బీసీ జనాభా ప్రకారం రానున్న అన్ని ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని,అలాగే విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులానికి బదులుగా,విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ)కుల వృత్తులు అయిన ఇనుము,కర్ర,ఇత్తడి,రాతి,వెండి_బంగారు వృత్తులను చూపిన 5 కాలాలలో నమోదైన వారందరినీ విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ)కులంగా గుర్తించి అట్టి సంఖ్యను విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) కులం గా తీసుకోవాలని ప్రత్యేకించి ప్రభుత్వాన్ని కోరుచున్నాను.



# పారుడు వ్యాధి నివారణకు టీకాలు

**ప్రజాభూమి ప్రతినిధి, మెదక్ టౌన్,:**

మూగజీవాల్లో పారుడు వ్యాధి నివారణకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉన్న గొర్రెలు, మేకలకు పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా వ్యాక్సిన్‌ను వేయనున్నారు. ఇందుకు సంబంధించి ఇటీవలే ఆదేశాలు సైతం వచ్చాయి. జిల్లాలో మొత్తం 6,04,000 జీవాలు ఉండగా వీటిల్లో మేకలు 1,51,000, గొర్రెలు 4,53,000 ఉన్నాయి. వీటికి పారుడు వ్యాధి సోకకుండా ఈనెల 26వ తేదీ నుంచి డిసెంబర్ 11వ తేదీ వరకు పూర్తిగా ఉచితంగా ఇంటింటికి తిరుగుతూ వైద్య సిబ్బంది వ్యాక్సిన్ వేయనున్నారు. ఈ వ్యాధి వ్యాపించే అవకాశం ఉంది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లోని జీవాలకు కేంద్ర ప్రభుత్వం అందించే ఈ వ్యాక్సిన్‌ను వేయనున్నారు. ఏటా ఈ టీకాలను పంపిణీ చేస్తున్నారు. గత ఐదేళ్ల నుంచి క్రమం తప్పకుండా వ్యాక్సిన్ వేయడంతో జీవాల్లో పారుడు వ్యాధి తగ్గి, మరణాలు సంఖ్య సైతం తగ్గిందని జిల్లా పశువైద్యాధికారులు చెబుతున్నారు. గ్రామాల్లోకి అధికారులు, సిబ్బంది వెళ్లే ముందు జీవాల యజమానులకు సమాచారం అందించి టీకాలు వేయనున్నారు. ఈ వ్యాక్సిన్‌ను 4 డిగ్రీల సెంటిగ్రేడ్‌ల చల్లదనంలో ఉంచుతారు. సాధ్యమైనంత వరకు ఎండ రాకముందు వేస్తారు.

**ఆన్‌లైన్‌లో నమోదు..**

ఈ టీకాలు వేసిన అనంతరం వైద్యులు, సిబ్బంది పేర్లతో పాటు జీవాల సంఖ్యను భారత్ పశుధన్ యాప్‌లో నమోదు చేయనున్నారు. దీంతో రోజు ఎన్ని టీకాలు వేశారు. ఎన్ని జీవాలు ఉన్నాయనే సమాచారం పక్కాగా తెలుస్తుంది. వ్యాక్సిన్ వేయడంలో సిబ్బంది అలసత్వం వహించకుండా ఉంటుంది. జిల్లాలోని వరాహాలకు వచ్చే వ్యాధుల నివారణకు వ్యాక్సిన్ వేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా కులవృత్తుల వారి వద్ద మొత్తం 4059 వరాహాలు ఉన్నాయి

# సేవ చేయడం కోసం వచ్చాను ఆశీర్వదించండి

- పట్టభద్రులకు బాసటగా నిలుస్తా..
- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- కరీంనగర్ పట్ట భద్రులతో ముఖా- ముఖి సమావేశంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్ :**

విద్యావంతులు, మేధావులకు వేదికగా శాసన మండలిని మార్చాలనే లక్ష్యం తో ముందుకు సాగుతున్నానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అన్నారు...ఆదివారం కరీంనగర్ పట్టణంలో పట్టభద్రులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై మండలిలో తనవంతుగా పోరాటం చేస్తానన్నారు.. శాసనమండలిలో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి, పట్టభద్రుల సమస్యలు తెలిసిన వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు.. గతంలో గెలిచినవారు పట్టించుకోలేదని, నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణలోని నిరుద్యోగు లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తా అన్నారు... రాష్ట్రంలో ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేసే విధంగా ప్రభుత్వం తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు... తనను సంపూర్ణ మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవికి ఇవన్నీ తీస్తానని అన్నారు... రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను నిర్మూలించి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు, విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు...రాష్ట్రంలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు ..317 G.O తో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చినట్టు వెల్లడించారు..ఆ సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు..అదేవిధంగా రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు కృషి చేస్తానన్నారు..నగదు రహిత హెల్త్ స్కీంను అమలు చేసి ఉద్యోగులు పడే ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.... పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ రూపొందించామని. దీని ద్వారా 3వేల గంటల నిడివి గల నాణ్యమైన బోధన ఉద్యోగార్థులకు అందిస్తామన్నారు. దీనిని నిరుద్యో గులు ఉపయోగించుకుని రాబోవు ఉద్యోగ పరీక్షలలో విజయం సాధించాలన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నయని......ఎలాంటి హడావిడి లేకుండా ఉద్యోగాలు చకచకా భర్తీ అవుతున్నాయని, దీని కోసం నిరుద్యోగులను సన్నద్ధం చేయాడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉచితంగా కోచింగ్ అందిస్తున్నామని, నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్నికల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. దీని కోసం కరీంనగర్, ఆదిలాబాద్, నిజామా బాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలో వేలాదిమంది పట్టభద్రులను కలిశానన్నారు.... మరోవైపు ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్, రీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.



# ఆత్మవిశ్వాసమే గెలిచింది

**ప్రజాభూమి ప్రతినిధి, బీమారం:**

ఆత్మవిశ్వాసం ముందు పేదరికం ఓడింది. చుట్టూ చీకటిని తడుముకోవడం కంటే భవిష్యత్తు వెలుగులను చూడాలనుకున్న ఓ యువకుడు కష్టపడటమే ఇష్టంగా మలచుకొని ఏకంగా 6 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. బీమారం మండలం దేశాయిపేటకు చెందిన నాగుల నరేశ్ తనను పేదరికం వెనక్కి లాగుతున్నా ముందుకే అడుగులేసి జూనియర్ అధ్యాపకుడిగా ఉద్యోగం సాధించారు.

**ఆత్మ విశ్వాసమే పెట్టుబడిగా...**

చిన్నతనంలోనే విధి వెక్కిరించి తండ్రిని భౌతికంగా దూరం చేసింది. కుటుంబ పరిస్థితులు సహకరించకున్నా చదువుపై మమకారంతో ప్రాథమిక విద్య దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేశారు. పొరుగునే ఉన్న బీమారంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు చదివారు. రెక్కాడితే గానీ డొక్కాడని తన కుటుంబంలో చదువులకు డబ్బులు ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో కోరుట్లలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ ప్రభుత్వ కళాశాలల్లోనే ఇంటర్, డిగ్రీ చదివారు. ఆంగ్లంలో పీజీ కోసం ప్రవేశ పరీక్ష రాసి రాష్ట్రంలోనే ప్రథమ ర్యాంకు సాధించడంతో రాజీవ్ గాంధీ నేషనల్ ఫెలోషిప్ ఫర్ యూనివర్సిటీ ర్యాంక్ హోల్డర్స్‌కు ఎంపికయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీలో పీజీలో అత్యధిక జీపీఏ ద్వారా తన బ్యాచ్‌లో ప్రథమ స్థానం పొందారు. అనంతరం బీఈడీ ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో బీఈడీ పూర్తి చేశారు. చదువు పట్ల అంకితభావంతో జాతీయ స్థాయిలో నిర్వహించే జేఆర్‌ఎఫ్‌లో 99.75 శాతం సాధించి పలువురి మన్ననలు పొందారు.

**ఇతరులకు ఆదర్శం**

ఫిల్మ్ స్టడీస్‌లో పీహెచ్‌డీ పూర్తిచేసిన నరేశ్ 2024లోనే ఏకంగా 6 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తోటి యువకులకు ఆదర్శంగా నిలిచారు. ఈఎంఆర్‌ఎస్ టీజీటీ, పీజీటీ, గురుకుల టీజీటీ, గురుకుల పీజీటీ, జేఎల్ సహా గురువారం వెలువడిన టీజీపీఎస్సీ జేఎల్‌కు నరేశ్ ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన జగిత్యాల గురుకుల కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. నరేశ్‌ను భాజపా జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు జలపతి రెడ్డి, రైతు సంఘం నాయకుడు నారాయణ రెడ్డి, క్యాతం రఘుపతి రెడ్డి తదితరులు నరేశ్‌ను సన్మానించారు.

# డాటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతంగా చేయాలి

## కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**

సమగ్ర కుటుంబ సర్వే వివరాల కంప్యూటరీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగరపాలక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.. వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. డాటా పూర్తి పారదర్శకత తో పాటు నాణ్యమైన వివరాలు నమోదు చేయాలి అని అన్నారు.తప్పులు లేకుండా వివరా లను నమోదు చేయాలని, ఎన్యూమరేటర్ సరా బ్లాకులు, సర్వే జరిగిన వివరాల క్రమంలో సమాచారాన్ని పొందుపర్చాలని సూచించారు.ఇల్లు లేని వారి వివరాలు కూడా కూడా వారి పక్కన నివసిస్తున్న వారి సహాయం తో ఇండ్ల సర్వేలో నమోదు చేయాలన్నారు.సఎన్యుమరేటర్ సేకరించిన డాటాను దగ్గరుండి ఆపరేటర్ తో డాటా ఎంట్రీ పూర్తి చేయించాలన్నారు. ఏమైనా సందేహాలు, సలహాల కోసం జిల్లా లో టోల్ ఫ్రీ నెంబర్ 18004254731 సంప్రదించాలని అన్నారు.ఎన్యూమరేటర్ బ్లాకులు, సర్వే జరిగిన వివరాల క్రమంలో సమాచారాన్ని పొందుపర్చాలని సూచించారు.అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ..తాళం వేసి ఉన్న ఇళ్లకు రెండు మూడు సార్లు వెళ్లి చెక్ చేయాలన్నారు.హౌస్ లిస్టింగ్ చేసిన ఇళ్ల సర్వే పూర్తి చేశారా లేదా అని తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీసీఈఓ వెంకటేశ్వర్లు సీపీఓ కొమురయ్య, పాల్గొన్నారు



# మానుకోట మహా ధర్నాకు తరలిరండి

**ప్రజాభూమి ప్రతినిధి, మహబూబాబాద్:**

లగచర్ల గిరిజన రైతులపై దాడులు నిర్వహించి అక్రమంగా నమోదు చేసిన కేసులను ఎత్తివేస్తూ వాళ్లని వెంటనే విడుదల చేయాలని కోరుతూ భారాసా ఆధ్వర్యంలో ఈనెల 25న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మహా ధర్నాకు గిరిజన రైతులు , నాయకులు , కార్యకర్తలు, గిరిజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలి రావాలని భారాస నేత మాజీ, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశం అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న మహా ధర్నా కార్యక్రమ వేదిక ప్రాంతాన్ని మాజీ మంత్రి , ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, రెడ్యానాయక్, జడ్పీ మాజీ ఛైర్ పర్సన్ బిందుతో కలిసి దయాకర్‌రావు పరిశీలించారు. ఈ ధర్నా కార్యక్రమానికి మాజీ మంత్రి కేటీఆర్ హాజరవుతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ లగచర్లలో గిరిజన రైతుల భూములను బలవంతంగా లాక్కోవాలని చూస్తుందన్నారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరి, గిరిజన రైతులపై జరిగే దాడులను నిరసిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంత చేయాలని ఆయన కోరారు.

# ధాన్యం కొనుగోళ్లు.. మహిళలకు సిరులు

**ప్రజాభూమి ప్రతినిధి, సిరిసిల్ల:**

ఒకవైపు కుటుంబ బాధ్యతలు చూస్తూనే మరోవైపు మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ ధాన్యం కొనుగోళ్లలో రైతులకు అండగా నిలుస్తున్నారు అతివలు.. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల నిర్వహణలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలో ఏడేళ్లలో ధాన్యం కొనుగోలు చేసి రూ.9.87 కోట్ల కమీషన్ పొంది ఆదర్శంగా నిలుస్తున్నారు.

**సమన్వయంతో విజయం**

రైతులు పండించిన ధాన్యం సేకరణకు ప్రభుత్వం 2006లో ఐకేపీ కొనుగోళ్లు ప్రారంభించింది. తొలుత జిల్లాలో 58 సంఘాలు ఉండగా ఈ సీజన్‌లో 44 కేంద్రాలు సేకరిస్తూ సహకార సంఘాలకు దీటుగా నిలుసున్నాయి. జిల్లా ఆవిర్భావం నుంచి ఇప్పటికీ రూ.7.17 కోట్లు కమీషన్ రూపంలో పొందారు. 202324 సంవత్సరంలోని రెండు సీజన్‌లకు సంబంధించిన రూ.2.70 కోట్ల కమీషన్ ప్రభుత్వం నుంచి విడుదల కావాల్సి ఉంది.మహిళా సంఘాల్లోని



బుక్ కీపర్, సభ్యురాలు, సీఏ కలిసి కేంద్రాల బాధ్యతలు చూసుకుంటున్నారు. అధికారులు, రైతులను సమన్వయం చేసుకుంటూ ధాన్యం మిల్లులకు సకాలంలో చేరేలా శ్రమిస్తున్నారు. రైతుల డబ్బులు ఎప్పటికప్పుడు వారి ఖాతాలో జమ చేయిస్తున్నారు. ప్రభుత్వం క్వింటాకు రూ.32 చొప్పున కమీషన్‌ను సంఘాలకు అందించింది. జిల్లాలోని ఐకేపీ ద్వారా 201819 వరకు పలు మండలాల్లో సంఘాలకు వచ్చిన కమీషన్‌తో కొనుగోలు కేంద్రాల నిర్వహణకు సొంతంగా స్థలాలు కొనుగోలు చేశారు. కోనరావుపేట మండల కేంద్రం, గంభీరావుపేట మండలం లింగన్నపేట, తంగళ్లపల్లి మండలం గోపాల్‌రావుపల్లి గ్రామాల్లో మహిళా సంఘం భవనాలు నిర్మించుకున్నారు. 2018 నుంచి కమీషన్‌గా వచ్చిన సొమ్ములో 45 శాతం జిల్లా సమాఖ్యకు, 45 శాతం స్త్రీనిధిలో డిపాజిట్ చేసుకుంటున్నారు. పదిశాతం కేంద్రాల నిర్వహణకు ఖర్చుచేస్తున్నారు.

**బలోపేతం చేసుకుంటాం**

మాకు వచ్చిన కమీషన్ డబ్బుల్లో నిర్వహణ ఖర్చులు పోను రూ.3 లక్షలతో మూడు గుంటల స్థలం తీసుకున్నాం. దీనిలో గ్రామ మహిళా సమాఖ్య భవనం నిర్మించుకున్నాం. ప్రతి సీజన్‌లో కొనుగోళ్లకు వచ్చే హమాలీలు, సుతిలి, గన్నీ సంచులను భద్రపర్చడం కోసం గోదాం పక్కన రూ.2 లక్షలతో రెండు గదుల భవనం నిర్మించాం. మిగిలిన వాటిని సంఘం సంఘం అభివృద్ధికి ఖర్చు చేయనున్నాం. వాటితో సంఘాన్ని బలోపేతం చేసుకుంటాం.

# యువత భవితకు బాటలు



**ప్రజాభూమి ప్రతినిధి, సంగారెడ్డి టౌన్:**

దేశాభివృద్ధిలో యువతే కీలకం. వీరు తలచుకుంటే ఏదైనా సాధ్యం. దీన్ని దృష్టిలో ఉంచుకొని యువత అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో 'మై భారత్' పేరిట పోర్టల్ ప్రారంభించింది. ఈ పోర్టల్‌లో 29 ఏళ్లలోపు యువత చేరేలా ప్రోత్సహిస్తోంది. అందులో చేరిన వారికి ఉజ్వల భవితకు మార్గనిర్దేశనం చేస్తున్నారు.

**నాలుగు అంశాలు కీలకం**

'మై భారత్ పోర్టల్'లో నమోదైన యువతను నాలుగు ప్రధాన అంశాలతో అనుసంధానం చేస్తున్నారు. ఇందులో మొదటిది ప్రభుత్వపరంగా అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలు. వీటిని సద్వినియోగం చేసుకోవాలంటే అవసరమైన అర్హతలపై అవగాహన కల్పించడం. నైపుణ్యాభివృద్ధి రెండో అంశంగా ఉంది. ఎంచుకున్న రంగంలో నైపుణ్యాలను పెపొందించుకునేందుకు ఉన్న అవకాశాలు ఇందులో ఉంటాయి. మూడో అంశంగా సామాజిక బాధ్యతను చేర్చారు. యువత ఉజ్వల భవితకు బాటలు వేసే సంస్థల భాగస్వామ్యంతో కార్యక్రమాలు చేపట్టనున్నారు. వ్యాపారంలో రాణించేలా యువతను ప్రోత్సహించడం నాలుగో అంశం. సొంతంగా వ్యాపారాన్ని ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పీఎంఈజీపీ) కింద రాయితీ, ఈ సాయాన్ని ఎలా పొందాలన్న సమాచారం పోర్టల్‌లో అందుబాటులో ఉంటుంది. వ్యాపార, పారిశ్రామికవేత్తలతోనూ మాట్లాడే అవకాశం కల్పించి సందేహాలు నివృత్తి చేస్తారు.

**మై భారత్ పోర్టల్‌లో నమోదు**

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మై భారత్ పోర్టల్‌లో యువత నమోదుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. జిల్లాల వారీగా నిర్వహించే కార్యక్రమాల్లో పోర్టల్‌కు సంబంధించిన క్యూఆర్ కోడ్‌తో కూడిన బ్యానర్లును ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల సంగారెడ్డి కలెక్టరేట్‌లో యూత్ పార్లమెంట్‌లోనూ ఏర్పాటు చేయగా యువత తమ ఫోన్ల ద్వారా పోర్టల్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. జిల్లాలో ఇప్పటికే 5వేల మంది వరకు పోర్టల్‌లో పేర్లు నమోదుకు ముందుకు వచ్చారు.

# గ్రంథాలయాల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి



పెద్ద పల్లి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**ప్రజాభూమి ప్రతినిధి, పెద్దపల్లి:**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంధాలయాల్లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల సౌకర్యార్థం ప్రభుత్వం పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు... ఆదివారం పెద్దపల్లి పట్టణంలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు... పెద్దపల్లి పట్టణానికి విచ్చేసిన నరేందర్ రెడ్డి కి స్థానిక యువతభారీ ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు.. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటి దఫా ఓటరు నమోదు ప్రక్రియ ముగిసిందని... ఓటరు నమోదు చేసుకో లేకపోయినా పట్టభద్రుల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని నిన్నటి నుండి డిసెంబర్ 09 వరకు అవకాశం కల్పించిందని .. ప్రతి ఒక్క పట్టభద్రుడు విధిగా తమ ఓటును నమోదు చేసుకొని... పట్టభద్రుల సంక్షేమానికి , ఉద్యోగ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక విద్యావేత్తగా నిస్వార్థంగా సేవ చేయడానికి తనకు భారీ మెజారిటీతో గెలిపించాలనికోరారు.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు... ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న హెల్త్ కార్డు తో పాటు మినిమం బేసిక్స్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమాన్యాలు నిధులు విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి ఒక పెద్దన్న లా ముందుండి నిధుల విడుదలకు సహకరిస్తానని వెల్లడించారు... హైకోర్టు రద్దు చేసిన 4,000 మంది కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు... నిరుద్యోగుల సమస్యల నిర్మూలించేందుకు ఒక సదుద్దేశంతో పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..




# సెంచరీల మోత

- పెర్త్ టెస్టులో రెచ్చిపోయిన జైస్వాల్, కోహ్లీ
- రెండో ఇన్నింగ్స్‌లో 487/6 డిక్లేర్డ్
- ప్రత్యర్థి ముందు 534 పరుగుల లక్ష్యాన్ని ఉంచిన టీమిండియా
- ప్రస్తుతం 12/3తో పీకల్లోతు కష్టాల్లో ఆసీస్

పెర్త్: బోర్డర్‌గావస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో ఆస్ట్రేలియాకు టీమిండియా 534 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఓవర్నైట్ స్కోరు 172/0తో మూడో రోజు ఆటను కొనసాగించిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌లో 487/6 స్కోరు వద్ద డిక్లేర్డ్ చేసింది. యశస్వి జైస్వాల్ (161) దంచికొట్టగా.. విరాట్ కోహ్లి (100*; 143 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సు) సెంచరీతో ఆకట్టుకున్నాడు. కేఎల్ రాహుల్ (77) పరుగులు చేశాడు. నితీశ్ రెడ్డి (38; 27 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్ లు) ఆకట్టుకున్నాడు. ఆసీస్ బౌలర్లలో నాథన్ లైయన్ రెండు, స్టార్క్, హేజిల్ వుడ్, కమిన్స్, మిచెల్ మార్ష్ తలో వికెట్ పడగొట్టారు. కోహ్లి 16 నెలల తర్వాత టెస్టుల్లో శతకం బాదడం విశేషం. ఆస్ట్రేలియాలో కోహ్లికి ఏడో శతకం.




కంగారుల గడ్డపై అత్యధిక సెంచరీలు చేసిన భారత ఆటగాడిగా విరాట్ రికార్డు సృష్టించాడు. ఇప్పటివరకు ఈ రికార్డు సచిన్ టెండూల్కర్ (6 సెంచరీలు) పేరిట ఉండేంది. ఈ సెంచరీతో సచిన్ రికార్డును కోహ్లి బ్రేక్ చేశాడు. ఆరంభంలోనే 'కంగారు' పెట్టించారు.

సెకండ్ ఇన్నింగ్స్ ఆరంభించిన ఆసీస్‌కు భారత పేసర్లు ఆరంభంలోనే వరుస షాక్ లు ఇచ్చారు. తొలి ఓవర్లోనే మెక్స్వినీ (0)ని బుమ్రా వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. నైట్ వాచ్‌మెన్‌గా వచ్చిన పాట్ కమిన్స్ (2) సిరాజ్ బౌలింగ్‌లో స్లిప్‌లో కోహ్లికి చిక్కాడు. మార్నస్ లబుషేన్ (3) ని బుమ్రా ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. దీంతో ఆసీస్ 12/3తో పీకల్లోతు కష్టాల్లో పడటంతో, భారత్ మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. నాలుగో రోజు ఆరంభంలోనే మరిన్ని వికెట్లు తీస్తే రెండు సెషన్లలోపే మ్యాచ్ ముగిసే అవకాశముంది.

**జైస్వాల్ కఠోర సాధన..**

బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో ఆసీస్ గడ్డపై సిరీస్ అంటేనే బ్యాటర్లకు హడల్. పిచ్‌లు పేసర్లకు స్వర్గధామం. మరీ ముఖ్యంగా పెర్త్ పిచ్‌పై ఆస్ట్రేలియా బౌలర్లను ఎదుర్కోవాలంటే ఎక్కువ ఓర్పు అవసరం. షార్ట్ పిచ్ బంతులతో పాటు బౌన్సర్లను అడ్డుకోవాల్సి ఉంటుంది. తొలిసారి ఆసీస్ గడ్డపై టెస్టు సిరీస్ ఆడుతోన్న భారత యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై భారీ అంచనాలే ఉన్నాయి. పెర్త్ వేదికగా జరుగుతోన్న తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్‌గా పెవిలియన్‌కు చేరాడు. దీంతో అతడి సన్నద్ధతపై అందరిలోనూ అనుమానాలు మొదలయ్యాయి. స్వదేశంలో మాత్రమే మెరుగ్గా ఆడతాడా? అంటూ వ్యాఖ్యలూ వినిపించాయి. వాటన్నింటికీ రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి బ్యాట్‌తోనే సమాధానం చెప్పాడు. భారీ శతకంతో పాటు (161: 297 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సు) రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ అనంతరం.. ఆసీస్ పర్యటనకు ముందు దొరికిన విరామాన్ని యశస్వి సద్వినియోగం చేసుకున్నాడు. సాధారణంగా ఈ వయసు కుర్రాళ్లు ఫ్యామిలీ లేదా ఫ్రెండ్స్‌తో సరదాగా గడిపేస్తారు. కానీ, ఇతడు అలా చేస్తూనే తన ప్రాక్టీస్‌పై దృష్టిపెట్టాడు. తాను ఉండే ఇంటికి సమీపంలోని థానే స్టేడియంలో వరుసగా కొన్ని రోజులపాటు కాంక్రీట్ స్లాబ్‌పై బంతిని ఎదుర్కొన్నాడు. ఇలా దాదాపు 200 ఓవర్లపాటు షార్ట్ లెంగ్త్ బంతులను అడ్డుకొని సాధన చేశాడు. స్టంప్స్‌కు ఇరువైపులా విభిన్న రంగుల బంతులను 145 కి.మీ వేగంతో వచ్చేలా ప్రణాళికతో ఆడాడు. ఇదే విషయాన్ని రాజస్థాన్ రాయల్స్ క్రికెట్ డైరెక్టర్ జుబిన్ భరుచా వెల్లడించారు. వేగంగా బంతులను వేయించుకుని మరీ ఆడినట్లు తెలిపారు. రోజంతా క్రీజ్లో ఉండి ప్రత్యర్థి బౌలింగ్ను ఎదుర్కోవడమే యశస్వి లక్ష్యమంటూ జుబిన్ పేర్కొన్నారు.

**16 నెలలు తర్వాత కోహ్లీ సెంచరీ**

బోర్డర్‌గావస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో విరాట్ కోహ్లి (100*; 143 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లు) సెంచరీతో ఆకట్టుకున్నాడు. దీంతో 16 నెలల తర్వాత టెస్టుల్లో కోహ్లి శతకం బాదడం విశేషం. ఆస్ట్రేలియాలో కోహ్లికి ఇది ఏడో శతకం. కంగారుల గడ్డపై అత్యధిక సెంచరీలు చేసిన భారత ఆటగాడిగా విరాట్ రికార్డు సృష్టించాడు. ఇప్పటివరకు ఈ రికార్డు సచిన్ టెండూల్కర్ (6 సెంచరీలు) పేరిట ఉండేంది. ఈ సెంచరీతో సచిన్ రికార్డును కోహ్లి బ్రేక్ చేశాడు.



## ఐపీఎల్ మెగా వేలం.. మరోసారి మెరిసిన మల్లిక..!

ఐపీఎల్ మెగా వేలం (IPL Mega Auction 2025) తొలిరోజు ఉత్సాహంగా సాగుతోంది. జెడ్డా వేదికగా ఆటగాళ్లను కొనుక్కునేందుకు ఫ్రాంచైజీలు పోటీపడుతున్నాయి. ఆసక్తికరంగా సాగుతోన్న కార్యక్రమంలో ఓ మహిళ ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆమే వేలం నిర్వాహకురాలు మల్లిక సాగర్. తనదైన శైలిలో మరోసారి ఐపీఎల్ వేలం ప్రక్రియ నిర్వహిస్తోన్న ఆమె గురించి నెటిజన్లు వెతికేస్తున్నారు.

**కళాకృతుల కన్సల్టెంట్.. క్రిస్టీస్‌లో కెరీర్ షురూ..**

ముంబయికి చెందిన మల్లిక సాగర్ ఓ ఆర్ట్ కలెక్టర్. సమకాలీన భారత కళాకృతుల కన్సల్టెంట్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్నారు. 49 ఏళ్ల మల్లిక.. క్రిస్టీస్ ఆక్షన్ హౌస్‌లో వేలం నిర్వాహకురాలిగా కెరీర్ మొదలుపెట్టారు. 2001లో న్యూయార్క్‌లో తొలిసారిగా మోడ్రన్ ఇండియన్ ఆర్ట్ వేలం నిర్వహించారు. అక్కడ భారత సంతతికి చెందిన తొలి మహిళా ఆక్షనీర్ ఆమే కావడం విశేషం. ఆర్ట్ ఇండియా కన్సల్టెంట్ సంస్థ భాగస్వామిగా.. ముంబయిలో పలు కార్యక్రమాల్లో అరుదైన కళాకృతుల వేలం ప్రక్రియలను నిర్వహించారు.

**ఐపీఎల్ చరిత్రలోనే తొలి మహిళ ఆక్షనీర్..**

క్రీడల విభాగంలో మల్లిక (Mallika Sagar) వేలం నిర్వహించడం ఇదే తొలిసారి కాదు. 2021లో ప్రొ కబడ్డీ లీగ్‌తో ప్రశంసలు అందుకున్నారు. 2023 ఫిబ్రవరిలో 'మహిళా ప్రీమియర్ లీగ్ (WPL)' వేలం నిర్వహించారు. క్రికెట్‌కు సంబంధించి వేలం ఆమెకు అదే తొలిసారి. అదే ఏడాది చివర్లో దుబాయి వేదికగా ఐపీఎల్ వేలం నిర్వహించారు. ఐపీఎల్ చరిత్రలోనే వేలం నిర్వహించిన తొలి మహిళ, భారత వ్యక్తి మల్లికనే కావడం విశేషం.

## పెర్త్‌కు చేరుకున్న రోహిత్ శర్మ.. వార్మప్ మ్యాచ్‌లో ఆడే అవకాశం!



భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఆస్ట్రేలియాలో అడుగుపెట్టాడు. అతని భార్య రితికా మగబిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. దీంతో పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టుకు అందుబాటులో లేడు. రోహిత్ స్థానంలో జస్‌ప్రీత్ బుమ్రా సారథిగా వ్యవహరిస్తున్నాడు. తొలి టెస్టు మూడో రోజు ఆట జరుగుతున్న సమయంలోనే రోహిత్ పెర్త్‌కు చేరుకోవడం గమనార్హం. దీంతో రెండో టెస్టులో అతడు ఆటడం ఖాయమని తెలుస్తోంది. డిసెంబర్ 6 నుంచి 10 వరకు అడిలైడ్ వేదికగా ఆ మ్యాచ్ జరగనుంది. అంతకుముందే ప్రైమ్ మినిస్టర్స్ XI జట్టుతో కాన్‌బెర్రా వేదికగా వార్మప్ మ్యాచ్‌లో భారత్ ఆడనుంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 1 వరకు రెండు రోజుల వార్మప్ మ్యాచ్‌లో రోహిత్ ఆడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో ఆసీస్ పిచ్‌లపై అవగాహన తెచ్చుకొనేందుకు వీలుంటుంది.

## ఇది పెద్ద విషయం కాదు.. మిచెల్ స్టార్క్ నాకు మంచి మిత్రుడు: హర్షిత్ రాణా

బోర్డర్‌గావస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 104 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ టీమ్‌లో ప్రధాన బ్యాటర్లంతా తక్కువ స్కోరుకే వెనుదిరిగారు. పేసర్ మిచెల్ స్టార్క్ (26;112 బంతుల్లో 2 ఫోర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అయితే, భారత అరంగేట్ర బౌలర్ హర్షిత్ రాణా స్టార్క్‌కు బౌలింగ్ చేశాడు. బౌన్సర్లతో ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నించాడు. ఈ సందర్భంగా వీరి మధ్య సరదా సంభాషణ జరిగింది. అయితే, వీరిద్దరూ ఐపీఎల్ 2024 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ తరఫున కలిసి ఆడారు. స్టార్క్‌తో జరిగిన సంభాషణపై రెండో రోజు ఆట ముగిసిన అనంతరం హర్షిత్ స్పందించాడు. 'మిచెల్ స్టార్క్ చాలా మంచి మిత్రుడు. ఐపీఎల్‌లో మేమిద్దరం కలిసి ఆడాం. మైదానంలో ఇలాంటివి జరుగుతుంటాయి. ఇది పెద్ద విషయం కాదు. చిన్న సరదా సంభాషణ అంతే' అని హర్షిత్ పేర్కొన్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో హర్షిత్ మొత్తం మూడు వికెట్లు పడగొట్టాడు. అందులో కీలకమైన ట్రావిస్ హెడ్ (11) వికెట్ కూడా ఉంది. హెడ్‌ను ఔట్ చేయడం గురించి మాట్లాడుతూ.. 'అతడిని ఎలా పెవిలియన్‌కు పంపాలనే దాని గురించి మేం చర్చించుకున్నాం. స్టంప్స్‌ను లక్ష్యంగా చేసుకుని బౌలింగ్ చేయాలనే ఆలోచన వచ్చింది. అద్భుతమైన బంతి విసిరి అతడిని క్లీన్‌బౌల్డ్ చేశా. జస్సీ భయ్యా (జస్‌ప్రీత్ బుమ్రా) ఒకవైపు నుంచి బ్యాటర్లపై ఒత్తిడి పెంచుతాడు. అది మరో ఎండ్‌లోని బౌలర్‌పై ఒత్తిడిని తగ్గిస్తుంది' అని హర్షిత్ వివరించాడు.



# తిలక్ తీన్‌మార్

ముంబయి: అదిరే ఫామ్‌లో ఉన్న యువ కెరటం తిలక్‌వర్మ (151; 67 బంతుల్లో 14×4, 10×6) రికార్డు సెంచరీతో మెరిశాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో వరుసగా రెండు శతకాలు సాధించిన అతడు.. ముస్తాక్ అలీ టోర్నీలో 202425) హైదరాబాద్‌కు ఆడుతూ మేఘాలయాపై మూడంకెల స్కోరు అందుకున్నాడు. దీంతో టీ20 ఫార్మాట్లో వరుసగా మూడు సెంచరీలు చేసిన తొలి బ్యాటర్‌గా తిలక్ రికార్డుల్లోకి ఎక్కాడు. భారత్ తరఫున పొట్టి ఫార్మాట్లో 150 పైన పరుగులు చేసిన తొలి పురుష క్రికెటర్ అతడే. మహిళల్లో కిరణ్ నవిగిరె (162) ఈ ఘనత సాధించింది. కెప్టెన్ తిలక్ మెరుపులతో గ్రూప్‌ఎ మ్యాచ్‌లో హైదరాబాద్ 179 పరుగుల తేడాతో మేఘాలయాను చిత్తు చేసింది. మొదట హైదరాబాద్ 4 వికెట్లకు 248 పరుగులు చేసింది. తిలక్‌తో పాటు తన్మయ్ అగర్వాల్ (55) రాణించాడు. ఛేదనలో అనికేత్ రెడ్డి (4/11), తనయ్ త్యాగరాజన్ (3/15)





విజృంభించడంతో మేఘాలయా 15.1 ఓవర్లలో 69 పరుగులకే ఆలౌటైంది. అర్పిత్ (27) టాప్ స్కోరర్.

# పంత్‌పై కాసుల వర్షం

- ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర దక్కించుకున్న రిషభ్
- రూ.27 కోట్లకు సొంతం చేసుకున్న లక్నో
- రూ.26.75 కోట్లకు శ్రేయాస్‌ను సొంతం చేసుకున్న పంజాబ్ కింగ్స్

ముంబై: ఐపీఎల్ వేలంలో భారత యువ ఆటగాడు రిషభ్ పంత్‌పై కాసుల వర్షం కురిసింది. అతను ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర దక్కించుకున్న ఆటగాడిగా నిలిచాడు. లఖ్ నవూ ఏకంగా రూ.27 కోట్లకు సొంతం చేసుకుంది. పంత్ కోసం లఖ్ నవూ, బెంగళూరు తీవ్రంగా పోటీపడ్డాయి. చివరకు లఖ్ నవూ రికార్డు ధరకు అతడిని దక్కించుకుంది. టీమిండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా భారీ ధర పలికాడు. శ్రేయస్ ను పంజాబ్ కింగ్స్ రూ.26.75 కోట్లకు సొంతం చేసుకుంది. కనీస ధర రూ.2 కోట్లు ఉన్న అతడి కోసం తొలుత అయ్యర్ కోసం కోల్‌కతా, ఢిల్లీ పోటీపడ్డాయి. తర్వాత పంజాబ్ రేసులోకి వచ్చింది. చివరకు రూ.26.75 కోట్లకు పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. కనీస ధర రూ.2 కోట్లు ఉన్న భారత పేసర్ అర్దీప్ సింగ్‌ను రూ.18 కోట్లకు పంజాబ్ కింగ్స్ దక్కించుకుంది. మొదట్లో చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ అతడి కోసం తీవ్రంగా పోటీ పడ్డాయి. మధ్యలో గుజరాత్, బెంగళూరు, రాజస్థాన్ కూడా అతడి కోసం బిడ్ వేశాయి. ఆ తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ రంగంలోకి దిగాయి. చివరకు ఆర్టీఎం కార్డును ప్రయోగించి పంజాబ్ రూ.18 కోట్లకు అర్దీప్‌ను సొంతం చేసుకుంది. ఇక కనీస ధర రూ. 2 కోట్లు ఉన్న సౌతాఫ్రికా పేసర్ కగిసో రబాడను రూ.10.75 కోట్లకు గుజరాత్ టైటాన్స్ సొంతం చేసుకోగా, కనీస ధర రూ. 2 కోట్లు ఉన్న ఇంగ్లాండ్ బ్యాట్ జోస్ బట్లర్‌ను రూ.15.75 కోట్లకు గుజరాత్ టైటాన్స్ సొంతం చేసుకుంది.





## మొలకెత్తిన బంగాళదుంపలు తింటున్నారా? అయితే జాగ్రత్త..!

ఆలుగడ్డ (బంగాళదుంపను) మొలకెత్తిన తర్వాత దాన్ని కోసేసి చాలా మంది వండుకుని తింటుంటారు. ఏం కాదులే ఏం అవుతుందని అనుకుంటారు.
కానీ మొలకెత్తిన బంగాళాదుంపలను తినడం వల్ల కండ్లు వాపులు వచ్చే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.
బంగాళాదుంప మొలకెత్తిన తర్వాత, దాని పోషక విలువ తగ్గుతాయి.
బంగాళాదుంపలో కార్బోహైడ్రేట్లు, విటమిన్ సి వల్ల మొలకెత్తుతాయి. మొలకెత్తిన బంగాళాదుంపల్లో గ్లైకోఅల్కలాయిడ్స్ అని పిలువబడే సహజ విష సమ్మేళనాలను కలిగి ఉంటాయి.
మొలకెత్తిన బంగాళదుంపలలో సోలనిన్, చాకోనిన్ అనే రెండు గ్లైకోఅల్కలాయిడ్స్ ఉంటాయి.
వీటి వల్ల కడుపు నొప్పి, తలనొప్పి, వాంతులు, వికారం, విరేచనాలు, కడుపు నొప్పి తదితర అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.
మొలకెత్తిన బంగాళాదుంపలను తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.
మధుమేహ వ్యాధిగ్రస్తులు మొలకెత్తిన బంగాళదుంపలను తినకూడదు.
ఒకవేళ తిన్నట్లైతే చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది






## గీజర్ వాడుతున్నారా అయితే ఈ జాగ్రత్తలు తీసుకోండి

చాలా మందికి వేడి నీళ్లతో స్నానం చేయడం అలవాటు. దీని కోసం గీజర్ ను వాడుతుంటారు. అయితే గీజర్ వల్ల కొన్ని ప్రమాదాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాల బారి నుంచి తప్పించుకోవచ్చు. గీజర్ తో ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ లాంటి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది.
కాబట్టి తగిన కేర్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.
వేడి నీటితో స్నానం చేయాలని చాలా మంది గీజర్ ఆన్ చేసి, స్నానం చేశాక ఎక్కువసేపు అలాగే వదిలేస్తుంటారు. ఇలా చేయడం ప్రమాదకరం.
దీంతో గీజర్ చాలా హీట్ ఎక్కుతుంది. ఎలక్ట్రికల్ వైర్లు కూడా వేడెక్కి సమస్యలు తలెత్తవచ్చు. కొన్నిసార్లు గీజర్ పేలిపోవచ్చు. గీజర్ ను ఆరునెలలు, ఏడాదికోసారి సర్వీస్ చేయించాలి. వైర్లు పాడైపోతే వెంటనే మార్చాలి.
వాల్వ్స్‌లో లీకేజీలు లేకుండా చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.
ట్యాంక్‌లో నీళ్లు లేప్పుడు గీజర్ ఆన్ చేస్తే పాడైపోవచ్చు.
ఇంట్లో గీజర్ ఆన్ చేసి ఉన్నప్పుడు ఎక్కువ పవర్ తీసుకునే ఇతర పరికరాలను వాడకూడదు.
హీటింగ్ ఎలిమెంట్ అరిగిపోయినా దానిపై మినరల్స్ పేరుకుపోయినా వెంటనే మార్చాలని సూచిస్తున్నారు.
ఆటోమేటిక్‌గా ప్రెజర్ రిలీజ్ చేసే సేఫ్టీ వాల్వ్ ఇన్‌స్టాల్ చేయించడం ఉత్తమం.
విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు సంభవిస్తుంటే గీజర్ ఆఫ్ చేయడం మంచిది.
తుప్పు పట్టినట్లు గమనిస్తే ఆ గీజర్‌ను వాడకపోవడమే బెటర్. నీళ్లు వేడి కాగానే ఆటోమేటిగ్గా ఆఫ్ అయ్యే టైమర్ ఫీచర్ ఉన్న గీజర్‌ను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

## వీకెండ్స్ లో వ్యాయామం.. ఎటువంటి రిజల్ట్స్ ఉంటాయి?

ప్రస్తుత ఉరుకుల, పరుగుల జీవితంలో చాలా మంది వ్యాయామం చేయడమే మరిచిపోతున్నారు.
ఎక్కడ తీరిక ఉంటుంది.
ఎలా చేయాలి వ్యాయామం అంటూ తమకు తామే సర్దిచెప్పుకుంటున్నారు.
కానీ కొంతమంది మాత్రం ఏ పని ఉన్నా శని, ఆది వారాలు చేస్తున్నారు.
అలాంటి వారు వ్యాయామం కూడా వీకెండ్స్ లో చేస్తే మంచి ప్రయోజనాలు ఉంటాయని సెంటర్స్ ఫర్ డిసీస్ కంట్రోల్ (సీడీసీ) సూచనలు చేస్తోంది.
వారంలో రోజుకు 30 నిమిషాలు నడవడం మంచిదని చెబుతున్నారు.
కాగా వీలు కానివారు వారంలో వీకెండ్స్ లలో 150 నిమిషాలు నడిచినా పర్లేదని శరీరానికి కావాల్సిన శక్తి చేకూరుతుందని నిపుణులు చెబుతున్నారు.
ఈ వారాంతపు వ్యాయామం కూడా మంచి ఫలితాలే ఇస్తున్నదని ఇటీవలి ఓ అధ్యయనం వెల్లడించింది.
ఇలా చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సెంటర్స్ ఫర్ డిసీస్ కంట్రోల్ (సీడీసీ) సూచనలు చెబుతున్నాయి.
నిత్యం వ్యాయామం చేసేవారితో పోలిస్తే.. వారాంతాల్లో వ్యాయామం చేసేవారు దాదాపు 264 వ్యాధుల బారినుంచి తప్పించుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.
ముఖ్యంగా రక్తపోటు, మధుమేహం, ఊబకాయం లాంటి వ్యాధులు కూడా దూరమవుతాయని అంటున్నారు






# నిత్య ప్రేమ పాటలు

ప్రేమకు సమయం లేదంటూ ఇటీవలే తన రాబోయే చిత్రం 'కాదలిక్క నేరమిల్లై' చిత్రాన్ని ప్రకటించింది అందాల తార నిత్యామేనన్. ఆమె, జయం రవి జంటగా నటిస్తున్న చిత్రమిది. కిరుతిగ ఉదయనిధి దీన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలోని 'యెన్నై ఇజుక్కుతాడి' అనే మొదటి గీతాన్ని విడుదల చేసింది చిత్రబృందం. యువతను ఆకట్టుకునేలా సాగుతున్న ఈ పాటను ఏఆర్ రెహమాన్ స్వరపరిచారు. జయం రవి, నిత్యల మధ్య ప్రేమను చూపిస్తోన్న ఈ గీతం సినీప్రియులను అలరిస్తోంది. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా నిర్మాణానంతర పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. యోగిబాబు, వినయ్, లాల్ తదితరులు నటిస్తున్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపింది చిత్రబృందం. ప్రస్తుతం నిత్య జాబితాలో 'ఇడ్లీ కడై', 'డియర్ ఎక్స్‌సెస్' చిత్రాలున్నాయి.

# శోభితతో జీవితాన్ని పంచుకునేందుకు ఎదురుచూస్తున్నా: నాగచైతన్య

తనకు కాబోయే సతీమణి, నటి శోభితా ధూళిపాళ్లను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు నటుడు నాగచైతన్య. తన జీవితంలో ఏర్పడిన వెలితిని ఆమె పూర్తి చేస్తుందన్నారు. ఆమెతో జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆరంభించేందుకు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నానని తెలిపారు.





# ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం.. బాలకృష్ణ పోస్ట్

విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు (NTR) సినీ పరిశ్రమలోకి అడుగు పెట్టి నేటితో 75 ఏళ్లు అవుతోంది. ఆయన నటించిన తొలి చిత్రం 'మన దేశం' 1949 నవంబరు 24వ తేదీన విడుదలైంది. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాన్ని పురస్కరించుకొని నటుడు బాలకృష్ణ ఓ పోస్ట్ పెట్టారు.

# మరోసారి వార్తల్లో విజయ్ దేవరకొండ రష్మిక.. ఫొటో వైరల్

'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైన ఆన్‌స్క్రీన్ జోడీ విజయ్ దేవరకొండ రష్మిక. వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నట్లు ఎంతో కాలం నుంచి వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ జోడీకి సంబంధించిన ఓ ఫొటో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. రెస్టరంట్‌లో వీరిద్దరూ కనిపించారు. ఎవరో ఈ ఫొటో సీక్రెట్‌గా తీసి షేర్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఫొటో ఎప్పుడు, ఎక్కడ తీశారనేది తెలియరాలేదు.

తమ గురించి వస్తోన్న వార్తలపై ఈ జంట ఇప్పటికే పలుమార్లు స్పందించింది. తాము మంచి స్నేహితులం మాత్రమేనని స్పష్టం చేసింది. అయినప్పటికీ వీరిపై వార్తలు మాత్రం ఆగలేదు. వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్ నటి అనన్య పాండే పరోక్షంగా హింట్ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. తన మ్యూజిక్ ఆల్బమ్ 'సాహిబా' ప్రమోషన్స్‌లో భాగంగా విజయ్ దేవరకొండ తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను సింగిల్ కాదని.. రిలేషన్‌లో ఉన్నానని చెప్పారు. కోస్టార్‌తో డేటింగ్ చేశానని తెలిపారు. విజయ్ వ్యాఖ్యలు వైరల్‌గా మారిన తరుణంలో ఈ ఫొటో బయటకు రావడంతో.. వీరి ప్రేమ వార్తలు మరోసారి అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

సినిమాల విషయానికి వస్తే.. విజయ్ దేవరకొండ ప్రస్తుతం VD12 కోసం వర్క్ చేస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతోంది. స్పై థ్రిల్లర్‌గా సిద్ధమవుతోంది. చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. ఇది పూర్తయ్యాక ఆయన మైత్రి మూవీ మేకర్స్‌లో రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో కొత్త సినిమా పట్టాలెక్కించనున్నారు. రష్మిక ప్రస్తుతం 'పుష్ప ది రూల్' రిలీజ్ పనుల్లో బిజీగా ఉన్నారు. డిసెంబర్ 5న ఇది విడుదల కానుంది.






# నా మాజీ కోసం ఖరీదైన గిఫ్ట్‌లు కొన్నా: సమంత

'సిటడెల్ హనీ బన్నీ' ప్రమోషన్స్‌లో భాగంగా వరుణ్ ధావన్ తో కలిసి సరదా చిట్‌చాట్‌లో పాల్గొన్నారు సమంత . 'స్పైసీ రాపిడ్ ఫైర్'లో ఎదుటి వ్యక్తి అడిగిన ప్రశ్నకు ఇష్టమైతే సమాధానం చెప్పొచ్చు. లేదంటే పచ్చిమిర్చి తినాల్సి ఉంటుంది. "అవసరం లేకపోయినా మీరు అత్యధిక మొత్తంలో దేని కోసం ఖర్చుపెట్టారు?" అని వరుణ్ ధావన్ ప్రశ్నించగా.. "నా మాజీకి ఇచ్చిన ఖరీదైన కానుకలు" అని బదులిచ్చారు సమంత. "ఎంత ధర ఉంటుంది?" అని అడగ్గా.. "కాస్త ఎక్కువే.. ఇక కొనసాగిద్దాం" అంటూ ముగించారు. అయితే.. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఆమె ఎవరి గురించి ఇలా మాట్లాడారు..? అని చర్చించుకుంటున్నారు.

printed& Published &edited by Chandra shekar vippala, from Adhya publications, hyderabad, phone no... 9951121243 (Trial version)